## సంక్రాంతి శుభాకాంక్షలు



చేర్యాల, జనవరి 13: చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండల ప్రజలకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.సోమవారం ఆయన 'నమస్తే తెలంగాణ'తో మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమంతో పాటు తెలంగాణ అభివృద్ధికి కృషి చేసిన కేసీఆర్,బీఆర్ఎస్ పార్టీని రానున్న రోజుల్లో ఆశీర్వదించాలని కోరారు. సంక్రాంతి పర్వదినం అన్ని వర్గాల్లో మరింత ఆనందం నింపాలని ఆకాంక్షించారు.చేర్యాల ప్రాంత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే తన లక్ష్యమని, సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో నిత్యం పోరాటం చేస్తానని తెలిపారు.

## పలువురికి పరామర్శ

మిరుదొడ్డి (అక్బర్-భూంపల్లి), జనవరి 13: అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని మోతెలో ఇటీవల మడ్డి రామాగౌడ్ మృతి చెందాడు. సోమవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సోలిపేట సతీశ్‌రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ సర్పంచ్ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, రమేశ్, నరేశ్ రెడ్డి ఉన్నారు.



మోతెలో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సోలిపేట సతీశ్‌రెడ్డి

### గజ్వేల్‌లో



మృతుడి కుటుంబీకులను పరామర్శిస్తున్న శ్రీనివాస్

గజ్వేల్, జనవరి 13: మండలంలోని మక్తమాసాన్‌పల్లికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త చిట్యాల స్వామి అనారోగ్యంతో సోమవారం మృతిచెందాడు. బాధిత కుటుంబ సభ్యులను మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట మండల ప్రధాన కార్యదర్శి పాల రమేశ్‌గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్, యాదగిరి, మజ్జు, యాదగిరి తదితరులు ఉన్నారు.

### బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్లు M/s. SVC సినిమాస్ హైదరాబాద్ దాని భాగస్వామ్య సంస్థ నుండి సిద్దిపేట వద్ద గల M/s శ్రీ సీతారామాంజనేయ కళామందిర్ యొక్క లీజు హోల్డ్ హక్కులను పొందుతోంది.

ఎవరికైనా ఏవేని అభ్యంతరాలు లేదా క్లెయిమ్‌లు ఉన్నచో వారు ఈ రోజు నుండి రెండు వారాల వ్యవధిలోగా శ్రీ కె.దుర్గాప్రసాద్, అడ్వకేట్, 5-10-194, సైదాబాద్, హైదరాబాద్ వారిని సంప్రదించవచ్చును మరియు మీ క్లెయిమ్‌లను దాఖలు చేయవచ్చును. ఎలాంటి క్లెయిమ్‌లు లేదా అభ్యంతరాలు అందనిచో M/s SVC సినిమాస్ సదరు థియేటర్ లీజును పొందుతుంది మరియు లీజు అగ్రిమెంట్ కుదుర్చుకున్న తర్వాత ఎలాంటి క్లెయిమ్ అనుమతించబడదు.

సం/- కె.దుర్గాప్రసాద్, అడ్వకేట్
5-10-194, సైదాబాద్, హైదరాబాద్,
9849092511.

## ఆకట్టుకున్న ముగ్గులు

హుస్నాబాద్‌టౌన్, జనవరి 13: భోగి పండుగ వేళ వాకిల్లు రంగురంగుల ముగ్గులతో నిండిపోయాయి. హుస్నాబాద్‌లో సోమవారం తెల్లవారు జాము నుంచే మహిళలు తమ వాకిళ్లలో భోగి పండుగ విశిష్టతను తెలిపేవిధంగా ముగ్గులు వేశారు. ముగ్గుల్లో రంగులు నింపడంతో వాకిళ్లు ఆకట్టుకున్నాయి.



ముగ్గు వేస్తున్న కౌన్సిలర్ వాల సుప్రజ



హుస్నాబాద్‌లో ముగ్గు వేస్తున్న మహిళ



హుస్నాబాద్‌లో ముగ్గు వేస్తున్న యవతి

## అవార్డు గ్రహీతలకు సన్మానం



అవార్డు గ్రహీతలను సన్మానిస్తున్న బక్కి వెంకటయ్య

మిరుదొడ్డి (అక్బర్-భూంపల్లి), జనవరి 13: అవార్డులు పొందిన ప్రజా సంఘాల నాయకులు ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను పరిష్కస్తూ సేవ చేస్తే మంచి గుర్తింపు లభిస్తుందని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. గత ఏడాది డిసెంబర్ 15వ తేదీన కేంద్ర ప్రభుత్వం రవి, యాదగిరి, శ్రీనివాస్‌కు అవార్డులు అందించింది. దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శి శంకర్ ఆధ్వర్యంలో సోమవారం అక్బర్‌పేట-భూంపల్లిలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య స్వగృహంలో అవార్డు గ్రహీతలకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అట్టడుగు వర్గాలకు అండగా ఉంటూ చైతన్యం చేయాలని అవార్డు గ్రహీతలకు సూచించారు. రాష్ట్రంలో ఎక్కడైనా దళితులపై దాడులు జరిగితే వారికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి, మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర పోలిట్ బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు, భిక్షపతి, మల్లయ్య, కైలాశ్, దుబ్బ రాజయ్య, ముత్యం, రాజ మల్లయ్య, పరశురాములు, కుమార్ పాల్గొన్నారు.

## చైనా మంజా విక్రయిస్తే జైలు



గజ్వేల్‌లో జరిమానా విధిస్తున్న ఎఫ్ఎస్‌వో పవన్‌కుమార్

సిద్దిపేట టౌన్, జనవరి 13: మనుషులు, పక్షుల ప్రాణాలకు ప్రమాదం తలపెడుతున్న చైనా మంజా విక్రయాలపై ప్రత్యేక నిఘ వేశామని సిద్దిపేట వన్‌టౌన్ సీఐ వాసుదేవ రావు స్పష్టం చేశారు. వన్‌టౌన్ సర్కిల్ పరిధిలోని పతంగుల దుకాణాలను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ నిషేధిత చైనా మంజా విక్రయిస్తే జైలుకు పంపిస్తామన్నారు. ఎవరైనా చైనా మాంజా అమ్మితే డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

### చైనా మాంజా అత్యంత ప్రమాదకరం

గజ్వేల్, జనవరి 13: చైనా మాంజా అత్యంత ప్రమాదకరమని అటవీ రేంజ్ అధికారి వినాయక్ తెలిపారు. సోమవారం పట్టణంలోని పలు దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేయడంతోపాటు కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి అర్జున్, సెక్షన్ అధికారి పవన్‌కుమార్, బీట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో 20-20 క్రికెట్ పోటీలు షురూ..

హుస్నాబాద్‌టౌన్, జనవరి 13: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని హుస్నాబాద్ ప్రీమియం లీగ్(హెచ్‌పీఎల్) 20-20 క్రికెట్ పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. బీబీజే, వినోద్ మధ్య జరిగే పోటీలను హుస్నాబాద్ మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్ ప్రారంభించి, క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి రాణించాలని సూచించారు. నియోజకవర్గ స్థాయిలోనే కాకుండా జిల్లా, రాష్ట్రస్థాయిలో రాణించేందుకు క్రీడాకారులు కృషిచేసి హుస్నాబాద్ పేరును నిలుపాలని కోరారు. మొదటి బహుమతిని సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులారెడ్డి రూ.20 వేలు, ద్వితీయ బహుమతి రూ.10 వేలు డాక్టర్ ఆక్కు శ్రీనివాస్, మ్యాన్ ఆఫ్‌ది సిరీస్ రూ.5వేలను కౌన్సిలర్ గోవిందు రవీ అందించేందుకు ముందుకు వచ్చారని టోర్నమెంట్ నిర్వాహకులు ప్రకటించారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఠాకూర్ దిలిప్‌సింగ్, చల్ల రాకేశ్, దొడ్ల శ్రీధర్, ఎగురి రవి, ఠాకూర్ మని, అంపెర్ల జాల శ్రీనివాస్, సుంకరి శ్రీకాంత్ పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్

## కౌశిక్‌రెడ్డి అరెస్ట్ హేయమైన చర్య

చేర్యాల, జనవరి 13 : నువ్వు బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన వ్యక్తివి..ఏ పార్టీ నుంచి నువ్వు మాట్లాడుతున్నావో చెప్పాలి ? అని చట్టబద్ధంగా ప్రశ్నించినందుకు కాంగ్రెస్ సర్కారు హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని అరెస్ట్ చేయడాన్ని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.సోమవారం రాత్రి ఆయన విలేకరులతో ఫోన్‌లో మాట్లాడారు. కౌశిక్‌రెడ్డి అరెస్టు చేయడం హేయమైన చర్య అని, చట్టబద్ధంగా ప్రశ్నిస్తే కేసులు పెడుతారా అని ప్రశ్నించారు.నిజాలను నిగ్గు తేల్చే ప్రజా గొంతుకలను సహించలేక కాంగ్రెస్ సర్కారు వారి హక్కులను కాలరాస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో నిర్బంధాలు, ఆంక్షలు నిత్యకృత్యమయ్యాయని, ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులకు బీఆర్ఎస్ నాయకులు భయపడే ప్రసక్తే లేదన్నారు.ప్రజాక్షేత్రంలో పాలన వైఫల్యాలను బట్టబయలు చేస్తూనే ఉంటామన్నారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## క్రీడలతో ఆత్మవిశ్వాసం



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నాగరాజు

జగదేవపూర్, జనవరి13: క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని బీఆర్ఎస్ జగదేవపూర్ గ్రామ అధ్యక్షుడు బుద్ద నాగరాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో క్రికెట్ పోటీలను ఎస్సై చంద్రమోహన్‌తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో పలువురు యువకులు, నాయకులు పాల్గొన్నారు.







## విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న కమలాకర్‌రెడ్డి

మిరుదొడ్డి, జనవరి 13: గ్రామాల్లోని విద్యార్థులు, యువకులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మిరుదొడ్డి మండలంలోని ధర్మారంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని రంగమైన యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువకులు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మిరుదొడ్డి మాజీ సర్పంచ్ రాములు, ధర్మారం మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, బీఆర్ఎస్ రైతు విభాగం మండల అధ్యక్షుడు తీపిరెడ్డి దుర్గారెడ్డి, నాయకులు యాదగిరి, మాలే రమేశ్, శేరిపల్లి నరేశ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## అభయ యాప్‌తో ఆటోల అనుసంధానం



చేర్యాలలో మానవహారం నిర్వహిస్తున్న డ్రైవర్లు, పోలీసులు

చేర్యాల, జనవరి 13: పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఉన్న ఆటోలకు సోమవారం చేర్యాల పోలీసులు అభయ యాప్‌తో అనుసంధానం చేశారు. ఈ సందర్భంగా సీఐ శ్రీను మాట్లాడుతూ అభయయాప్ 'మై ఆటో ఈజ్ సేఫ్ అనే క్యూఆర్ కోడ్' ఉన్న స్టిక్కర్‌ను డ్రైవర్ వెనుక సీట్‌కు ఏర్పాటు చేసుకోవాలని, దీంతో ప్రయాణికుల్లో సురక్షితంగా ప్రయాణిస్తున్నామనే నమ్మకం కలుగుతుందన్నారు. ఆటో ఎక్కిన ప్యాసింజర్లు ఆటో ఎక్కే ముందు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసుకోవాలని, దీంతో ఆటో డ్రైవర్ వివరాలు వస్తాయని, ఆటోలో ఏదైనా విలువైన వస్తువులు మర్చిపోతే వెంటనే ఆటోను గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. డ్రైవర్లు చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడితే సదరు వ్యక్తిని వెంటనే గుర్తించవచ్చన్నారు. అభయ యాప్ రూ.50తో యాక్సిడెంట్ డెత్‌కు రూ.లక్ష బీమా (డ్రైవర్‌కు) వర్తిస్తుందన్నారు. అనంతరం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా పోలీస్ స్టేషన్ ఎదుట పోలీస్ సిబ్బంది మానవహారం, ర్యాలీ నిర్వహించారు.

## సభను జయప్రదం చేయాలి

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి13: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించతలపెట్టిన లక్ష డప్పులు.. వేయిగొంతుకల సభను జయప్రదం చేయాలని మద్దూరు మండల మాజీ ఎంపీపీ మంద మాధవీయాదగిరి అన్నారు. మాదిగ కళాకారుల ఆధ్వర్యంలో చేపట్టిన చైతన్య రథ యాత్ర సోమవారం ధూళిమిట్ట మండల కేంద్రానికి చేరుకుంది. చైతన్యరథ యాత్రకు ఎమ్మార్పీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని బాబు జగ్జీవన్‌రామ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి మద్దూరు మండల ఇన్‌చార్జి సుందరగిరి భాస్కర్, ధూళిమిట్ట మండల అధ్యక్షుడు నల్ల రాజేశ్, నాయకులు గడిపె ప్రభాకర్, గద్దల మహేందర్, గడిపె అనిల్, నల్ల మహేందర్, గద్దల చంద్రయ్య, దాసరం బాలకృష్ణ, యాదగిరి, నాగులపల్లి కుమార్, యాదగిరి, బాలయ్య పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలపై అవగాహన

గజ్వేల్, జనవరి 13: రోడ్డు నిబంధనలపై ట్రాఫిక్ సీఐ మురళి సోమవారం రాజీవ్ రహదారి పాతూర్ మార్కెట్ వద్ద జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా వాహనదారులకు అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు పాటించాలని, త్రిబుల్ రైడింగ్ చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్సై వెంకట్రామిరెడ్డి , సిబ్బంది పాల్గొన్నారు.

**కొమురవెల్లిలో..**

కొమురవెల్లి, జనవరి 13: రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా కొమురవెల్లి కమాన్ వద్ద వడ్డెర కాలనీ ప్రజలకు సోమవారం రోడ్డు భద్రతపై చేర్యాల సీఐ శ్రీనివాస్, కొమురవెల్లి ఎస్సై రాజుతో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కబడ్డీ, వాలీబాల్ పోటీలు

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి13: ధూళిమిట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ధూళిమిట్ట స్పోర్ట్స్ క్లబ్(డీఎస్సీ) ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్, వరంగల్, కరీంనగర్ స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలు కొనసాగుతున్నాయి. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు గిరి కొండల్‌రెడ్డి, నాచగోని పద్మావెంకట్‌గౌడ్, మాజీ సర్పంచ్ దుబ్బుడు దీపికావేణుగోపాల్‌రెడ్డి, నిర్వాహకులు గణేశ్, అనిల్, గోపి, సతీశ్, లింగం, రాజు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న హస్తకళ మేళా

సిద్దిపేట టౌన్,జనవరి 13 : సిద్దిపేట టీటీడీ కల్యాణ మండపంలో అఖిల భారత చేనేత హస్తకళ వస్త్ర ప్రదర్శన మేళా ఆకట్టుకుంది. దేశ సంస్కృతి సంప్రదాయాలకు చేనేత,హస్త కళాకారులు జీవంపోస్తూ మన కళానైపుణ్యాన్ని చాటుతున్నారు. మనం బతుకుదాం..పది మందికి ఉపాధి కల్పిదాం అని కళాకారులు సంకల్పించారు.చేనేత కళాకారులు ఒక్కటై వంద మంది ప్రత్యేక్షంగా,పరోక్షంగా వందలాది మంది కళాకారులు స్వయంగా చేనేత హస్తకళ మేళా ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందుతూ..మన కళా వైభవాన్ని భవిష్యత్ తరాలకు అందిస్తున్నారు.కళా ప్రదర్శన నిర్వాహకుడు శ్రవణ్ కుమార్ చౌదరి మాట్లాడుతూ.. చేనేత హస్తకళలను ఆదరించాలని కోరారు.